క్లుప్తంగా

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌ను ఆదేశించారు. మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠధామం, మినీ ట్యాంక్‌బండ్ సుందరీకరణ, పట్టణంలో ప్రధాన రోడ్డు విస్తరణ పనులను శనివారం పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, సిబ్బంది శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వినియోగించని వస్తువులు అప్పగించాలి

చౌటుప్పల్ : ప్రజలు తాము వినియోగించని వస్తువులు గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అప్పగించాలని మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0, 'మేరా లైఫ్ మేరా స్వచ్ఛ్ షహర్'లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడరు. కార్యక్రమంలో కౌన్సిలర్ అంతటి విజయలక్ష్మిబాలరాజు, వార్డు ఆఫీసర్లు రఘుపతి, సునీల్, హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్, అంజయ్య, సుగుణ, నర్మద, నర్సింహ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ఆత్మకూరు(ఎం) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు వేసవి జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ బండారు యాదగిరి అన్నారు. శనివారం మండలంలోని కూరెళ్ల, పుల్లాయిగూడెంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రతగా ఉండటంతో ఉదయమే పని ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. ఆశ కార్యకర్తలు కూలీలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందచేయాలని కోరారు. నర్సరీ కేంద్రాలకు, హరితహారం కింద నాటిన మొక్కలకు నీళ్ల పట్టాలని తెలిపారు. ఆయన వెంట ఏపీఓ బి. రమేష్, పంచాయతి కార్యదర్శి జనరంజన్, వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ధనలక్ష్మి, యాదమ్మ ఉన్నారు.

విష సంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

ఆలేరురూరల్ : సామ్రాజ్యవాదానికి, అశ్లీల విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బిక్షపతి పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలక వర్గాలు యువతను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలే లక్ష్యంగా యువతను ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గద్ద నాగరాజు, డివిజన్ కార్యదర్శి సహదేవ్, జిల్లా అధ్యక్షులు ఇక్కిరి శ్రీనివాస్, మారేశ్వర్, సిద్దులు, సర్వర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వాకిటి రాంరెడ్డికి గాంధీ జ్ఞాన్ పురస్కారం

వలిగొండ : మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఆత్మీయ భారతి సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు, అభినవ కవి వాకిటి రాంరెడ్డి శనివారం గాంధీ జ్ఞాన్ పురస్కారం అందుకున్నారు. ఈపురస్కారాన్ని గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, గాంధీ గ్లోబల్ చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి రాంరెడ్డికి అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి, సంస్థ ప్రధాన కార్యదర్శులు యానాల ప్రభాకర్‌రెడ్డి, గోపాల్, గోనారెడ్డి, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్, ఎంపీలకు ఆహ్వానం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఈనెల 22 నుంచి 26వ తేది వరకు నిర్వహించే మారెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, ఎల్లమ్మతల్లి, కోటమైసమ్మ దేవతల కల్యాణ మహోత్సవం, బోనాల వేడుకలకు హాజరు కావాలని కోరుతూ జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆహ్వానించారు. శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసగృహాల్లో కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయనవెంట ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ నర్సింహ, ఉత్సవ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి, పిట్ట మహేందర్‌రెడ్డి ఉన్నారు.

కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

ఆలేరురూరల్ : స్పెషల్ శానిటైషన్ డ్రైవ్‌పై శనివారం మున్సిపల్ సమావేశం ఉందని చెప్పి సమయపాలన పాటించని కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని గుత్తా సమంతారెడ్డి, సమంతకమణి, సునీతా శ్రీనివాస్‌రెడ్డిలు కోరారు. ఉదయం 10.30గంటలకు తాము మున్సిపల్ కార్యాలయానికి వస్తే అక్కడ చైర్మన్, కమిషనర్ ఎవరూ లేరని తెలిపారు. అక్కడ ఉన్న సిబ్బందిని అడగగా ఎలాంటి సమాధానం చెప్పలేదు. పైగా మిగతా కౌన్సిలర్ల సంతకాలు రిజిస్టర్ చేసినట్లు ఉన్నాయని తెలిపారు.

దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు

- స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు
- నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు


బీబీనగర్ టోల్ గేటు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో నీరు తాగుతున్న ప్రయాణికులు


పాతబస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం

భువనగిరిటౌన్ : జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రంతోపాటు, జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చుతున్నాయి. వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాలను కూడళ్లు , రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి చల్లని నీళ్లు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత వారం రోజుల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చలివేంద్రాల్లో నీళ్లు అయిపోతున్నాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. బీబీనగర్ మండలం టోల్ గేట్ వద్ద బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి గత ఏనిమిదేళ్లుగా చలివేంద్రం ద్వారా చల్లని నీటి క్యాన్లను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ ప్రయాణికులు, ప్రజలు పెద్ద ఎత్తు తమ దాహాన్ని తీర్చుకుంటున్నారు.

తాగునీటి బాధ తప్పింది



భువనగిరి పట్టణానికి పనుల కోసం వచ్చే ప్రజలకు వేసిలో నీటిని కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి. ప్రస్తుతం చాలా చోట్ల స్వచ్ఛంద సంస్థలు, పార్టీలు చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో ఆ బాధ లేదు. వాటిలో చక్కగా చల్లని నీళ్లు తాగాను. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

\- శంకర్, ప్రయాణికుడు

త్వరగా నీళ్లు అయిపోతున్నాయి



రోజూ మూడు, నాలుగు పెద్ద రంజన్లు పోయేవి కాని ప్రస్తుతం ఎండల తీవ్రతతో మధ్యాహ్నం వరకే అయిపోతున్నాయి. కూరగాయాల మా ర్కెట్‌కు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఇక్కడే నీళ్లు తాగుతున్నారు. నీళ్లు పో సేం దుకు మాకు కూలి ఇచ్చి పనికలిపిస్తున్నారు.

\- వినోద, చలివేంద్రంలో పని చేసే కార్మికురాలు

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని 12వ వార్డులోని లక్ష్మణ్‌నగర్, భావనారుషిపేట, 13వ వార్డులోని హనుమాన్‌వాడలో టీయూఎఫ్ఐడీసీ రూ.62లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే ఆయా కాలనీల్లో తిరుగుతూ వార్డులో చేపట్టాల్సిన పనులను ఆయన పరిశీలించారు. అలాగే భావనారుషిపేటలో సాయిని భరత్ నెలకొల్పిన ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ యూనిట్ పరిశీలించారు. అక్కడ తయారవుతున్న చేనేత చీరలు, ప్రభుత్వాల సహకారం, మార్కెటింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దేవరాయ కుమార్, చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశం, సీత శ్రవన్, దోర్నాల గణేశ్, వంగూరి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం


మాట్లాడుతున్న మురళీ మోహన్

భువనగిరి : దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని ప్రధాన సీనియర్ సివిల్‌జడ్జి మురళీమోహన్ అన్నారు. శనివారం పట్టణంలోని రిటైర్డ్ పెన్షనర్స్ భవనంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా కార్మిక సంక్షేమ శాఖ, సీఎస్‌సీ హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరమైన హక్కులపై న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ కోసం 2008లో అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం రూపొందించినట్లు తెలిపారు. అసంఘటిత కార్మికులు ఈ శ్రమ్ ద్వారా పేర్లను నమోదు చేసుకొని విధిగా గుర్తింపు కార్డులు పొందితే వారికి అందాల్సిన ప్రయోజనాలు అందుతాయన్నారు. అనంతరం కార్మికుల సంక్షేమంపై అడిగిన ప్రశ్నలకు కార్మిక శాఖ జిల్లా సహాయ అధికారి సయ్యద్ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య, న్యాయ సహాయ కేంద్రం డిప్యూటి చీఫ్ లీగల్ ఆయిడ్ కౌంసల్ శంకర్, డాక్టర్ సల్మాన్, సుభాష్ చంద్రబోస్, ఏఐటీయూసీ నాయకులు ఇమ్రాన్, లీగల్ వలంటీర్లు వెంకటేశం, రాంబాయి, బాలేశ్వర్ తదతరులు పాల్గొన్నారు.

సామాజిక సేవే కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ లక్ష్యం

భూదాన్‌పోచంపల్లి : సామాజిక సేవే లక్ష్యంగా కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ పనిచేస్తుందని రాష్ట్ర యువజన సంఘం అవార్డు గ్రహీత కర్నాటి బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని కేవీటీ కోవెల భవనంలో క్లబ్ 34వ వార్షికోత్సవం, కర్నాటి వెంకటేశం 56వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో టాపర్ నిలిచిన ఏలే హర్షితతో పాటు పదో తరగతిలో టాపర్‌గా నిలిచిన చందన, రుద్ర ఐశ్వర్య, వర్షిణిని శాలువాతో కప్పి సన్మానించి ఒక్కొక్కరికి రూ.1,016ల చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు. అదేవిధంగా 50మంది నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు సీత శ్రీనివాస్, ఏలే ఉమాశంకర్, గడ్డం దేవకీనందన్, వి. మహేశ్, రాజారమేశ్, కర్నాటి ఓంప్రకాశ్, కొంగరి బాలకృష్ణ, కర్నాటి రవి, గుండు మధు, వెంకటేశం, తడక విష్ణు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను సన్మానిస్తున్న క్లబ్ అధ్యక్షుడు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం

చౌటుప్పల్ సీఐ బదిలీ

చౌటుప్పల్ : చౌటుప్పల్ సీఐ వై.మల్లిఖార్జున్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేంద్రసింగ్‌చౌహాన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని చర్లపల్లి ఎస్‌హెచ్‌ఓగా వెళ్లనున్నారు. గతేడాది నవంబర్‌లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీల్లో ఆయన ఇక్కడికి వచ్చారు.

మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా అర్జునయ్య

భువనగిరి : భువనగిరి మహిళా పోలీస్‌స్టేషన్ సీఐగా ఏ అర్జునయ్య సీసీఎస్ ఎల్‌బీనగర్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ మేరకు శనివారం రాచకొండ కమిషనరేట్ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనతోపాటు భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వరిస్తున్న ఎం తేజంరెడ్డి మోటకొండూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యాడు.

బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మించాలని దీక్ష

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్ష మూడు రోజులుగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి స్పందన లేకపోవడంతో శనివారం గ్రామానికి చెందిన వ్యక్తి కొప్పుల శ్రీధర్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. తొమ్మిదేళ్ల కిందట మంత్రి కేటీఆర్ గ్రామానికి వచ్చినప్పుడు బిక్కేరులో చెక్ డ్యాం నిర్మిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్భాటంగా నీటి పారుదల శాఖ అధికారులు చెక్ డ్యాం నిర్మిస్తామని రూ.12 కోట్లకు ప్రణాళిక రూపొందించి కనీసం మంజూరు చేయించే దుస్థితిలో లేరన్నారు. శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా మాజీ సర్పంచ్ యాదయ్య, అంబటి విజయ్‌కుమార్, నోముల రమేష్, తాటిపాముల రాము, అంబటి సోమయ్య, అంబటి పుల్లయ్య, ఎర్రబెల్లి మధు, నాగేశ్వర్, సత్తయ్య, నగేష్ ఉన్నారు.


మోత్కూరు : కొండగడపలో నిరాహార దీక్ష చేస్తున్న గ్రామస్తులు

భూములను స్వాధీనం చేసుకోవాలి


భూముల డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములన్నింటిపై విచారణ చేసి వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్‌పరిధిలోని శ్రీమిత్ర సాయిసోధ వెంచర్‌లో అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు అయిన ప్రభుత్వ భూములను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి రంగారెడ్డి, చిక్క కృష్ణ, జగన్ మోహన్‌రెడ్డి, శివకుమార్ తదితరులు ఉన్నారు.

ప్రతిపక్షాల ఆరోపణలు నిరాధారమైనవి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని శ్రీమిత్ర సాయిసోధ వెంచర్‌లోని ప్రభుత్వ భూములను అమ్ముకున్నారని మూడు రోజులుగా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్రంలో ఆమె శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపించాలని మున్సిపల్ పాలకవర్గం మూడు రోజుల కిందట మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భూములు అమ్ముకున్నారని బీజేపీ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి చేసిన ఆరోపణలు అసత్యమన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి మాట్లాడుతూ అన్యాక్రాంతమైన భూముల విషయంలో ఎమ్మెల్యే స్వయంగా కలెక్టర్‌కు ఫోన్ చేసి వాటిని స్వాధీనం చేసుకోవాలని చెప్పారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరూపిస్తే తన భార్యతో మున్సిపల్ చైర్‌పర్సన్ పదవీకి రాజీనామా చేయిస్తానన్నారు. కొయ్యడ శ్రీను అనే వ్యక్తితో వ్యాపార లావాదేవిల్లో భాగంగా ఏడాది క్రితం మాట్లాడిన మాటలను సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడన్నారు. దాన్ని ఆధారంగా చేసుకొని ప్రతిపక్ష పార్టీలు కుట్రకు తెరలేపారన్నారు. మున్సిపాలిటీ భూములన్నింటిని విచారణ చేపట్టాలని త్వరలో కలెక్టర్‌కు విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, సామల మల్లారెడ్డి, బీఆర్ఎస్‌పట్టణ ప్రధానకార్యదర్శి గునిగంటి మల్లేష్, చేనేత సెల్ కన్వీనర్ అంకం పాండు, కొమ్ము శ్యామ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నకిలీ విత్తనాలు విక్రయిస్తే జైలుకే


యాదగిరిగుట్ట రూరల్ : గౌరాయిపల్లిలో తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ శేఖర్, ఏఓ రాజేష్

భువనగిరి : పట్టణంలోని మన గ్రోమోర్ కొరమండల్ ఎరువుల దుకాణాన్ని శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న ఎరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం దుకాణంలో ఎప్పటికప్పుడు ఎరువుల, విత్తనాల వివరాలను బోర్డులో ఉంచడంతో పాటు వాటి ధరల పట్టిను ఏర్పాటు చేయాలని నిర్వహకులు సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి పావని, సిబ్బంది ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని గౌరాయపల్లి గ్రామంలోని విత్తనాల డీలర్ షాప్‌లో వ్యవసాయశాఖ, పోలీస్ శాఖ, అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద విత్తనాలు తీసుకుని మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సీహెచ్ శేఖర్, ఏఓ రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : నిషేధిత విడి విత్తనాలు విక్రయించినా, నిల్వ చేసినా, వాడినా జైలు పాలు కాక తప్పదని ఎస్‌ఐ మధుసూదన్ తెలిపారు. గతేడాది విడి విత్తనాలు విక్రయించిన సికిందర్‌నగర్ గ్రామానికి చెందిన అమరేశ్, రాజు, శౌరీలను తహసీల్దార్ జ్యోతి ఎదుట శనివారం బైండోవర్ చేశారు. విడి విత్తనాలు వాడటం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కెక్కర్ల మధుసూదన్ గౌడ్, జాన్‌రెడ్డి, దేవేందర్ తదితరులు ఉన్నారు.

కుట్టు మిషన్లు అందజేత

ఆలేరురూరల్ : ఎస్సీ కార్పొరేషన్ నుంచి 2018-19 గాను ఆలేరు మండలంలోని ఇద్దరు లబ్ధిదారులకు రూ.50,000 విలువ చేసే రెండు ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లను ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శనివారం అందజేశారు. తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పంగ సరిత(మందనపల్లి), చెవ్వుల స్వరూప(కొలనుపాక)లకు విప్ అందజేశారు. అనంతరం ప్రజాదర్బార్ లో వచ్చిన వినతులను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌రావు, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్, మండలాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కుట్టు మిషన్లు అంజేస్తున్న ప్రభుత్వ విప్ సునీత

రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలి

భువనగిరిటౌన్ : 29ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ, ఉపకులాలు చేస్తున్న ఉద్యమం చాలా కీలక దశకు చేరుకుందని, ఈ సమయంలో జాతి మొత్తం రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలో బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో ముఖ్య నాయకులు సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచన విధానానికి స్ఫూర్తిగా నిలుద్దామన్నారు. ఎస్సీల్లో ఉమ్మడి రిజర్వేషన్ విధానం ఉండటం వల్ల కేవలం ఒకే కులం మాత్రమే రిజర్వేషన్లు పొందుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు వేసుకుని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు, సునీల్, దేటదర్, శ్రీనివాస్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన అడ్వకేట్ పర్రెపాటి యుగేందర్‌పై దాడి చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అవినీతి, అక్రమాలపై పోరాటం చేస్తూ ప్రశ్నిస్తున్న యుగేందర్‌పై అధికార పార్టీ గుండాలు, ఎమ్మెల్యే అనుచరులు తీవ్రంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటాన్ని బీజేపీ, కాంగ్రెస్, ఎస్ఎఫ్ఐ, యువజన సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఖండించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పైళ్ల సోమిరెడ్డి, బీజేపీకి చెందిన మున్సిపల్, పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు, కార్యదర్శి సజ్జనం మనోహర్, రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు పోచం సోమయ్య, గూదె మధుసూదన్, విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ తదఇతరులు ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బోడ్రాయి పున: ప్రతిష్ఠాపన మహోత్సవాలను శనివారం గ్రామ పురోహితులు, సర్పంచ్ వెన్నకుచి రామోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యావాచనం నిర్వహించారు. అనంతరం వాస్తు పూజ, యాగశాల ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులకు రక్షబంధనం చేశారు. అనంతరం నాభిశిలకు జలాధివాసం, సాయంత్రం దేవత విగ్రహం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్ధరెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్, వీసం రాజయ్య, మల్లేశ్, రామ్‌రెడ్డి, బాలయ్య, బాలయ్య, విష్ణు, క్రిష్ణ,గణేశ్, శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం


కల్యాణానికి హాజరైన భక్తులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని మేళ్ల చెర్వు ప్రాంతంలోని చెన్నగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల లింగస్వామి, శ్రీకాంత్, సత్తయ్య, దయాకర్, యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు


మాట్లాడుతున్న ఎంపీపీ భూక్య సుశీల

తుర్కపల్లి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవల అందుతున్నాయని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని మాధాపూర్, పల్లేపహాడ్, వేల్పుపల్లి, వీరారెడ్డిపల్లి, గ్రామాలల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ వనజ, గిద్దె కరుణాకర్, వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గుండాల : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి కోరారు. గుండాల పీహెచ్‌సీలో శనివారం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పందుల రేఖ, భిక్షమమ్మ, పాల అబ్బులు, తహసీల్దా జి. జ్యోతి ఎంపీడీఓ శ్రీనివాసులు, డాక్టర్ హేమావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానలో శనివారం జన ఆరోగ్య సమితి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచన, ఏఎన్ఎం కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి జుబైర్, వార్డు సభ్యులు మౌనిక, మాజీ ఉప సర్పంచ్ పాండాల మైసయ్య, ఆశ కార్యకర్తలు లలిత, ఐలమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మృతుల కుటుంబాలకు పరామర్శ

భువనగిరి : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడేఉ పుల్లెంల లింగం, రామకృష్ణాపురంలలో విద్యుదాఘాతంతో మృతి చెందిన సుబ్బురు అంజనేయులు కుటుంబ సభ్యులను శనివారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఇదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గోలసులు శ్రీకాంత్‌ను కలిసి ఆరోగ్య విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగదు అందజేశారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థిని ఎంపిక

రాజపేట : స్థాజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుట్టగూడెం గ్రామానికి చెందిన మాడోత్ శిరీషకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లెమాల తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని ప్రధానోపాధాయుడితో పాటు ఉపాధ్యాయులు మాధవి అభినందించారు.

ధాన్యాన్ని వెంటనే కొనాలి

భువనగిరిటౌన్ : కళ్లలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బర్రె జహంగీర్, మధు, నరేష్, బాల్‌రెడ్డి, హనుమంతు ఉన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై కళాజాతా

ఆత్మకూరు(ఎం) : రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలం రాఘవాపురంలో సైబర్ క్రైమ్ నేరాలపై శని వారం కళాజాతాను ప్రదర్శించారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొండ కమలమ్మ, ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొండ పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలన

బీబీనగర్ : మండలంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లను శనివారం సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు నిర్మాణాల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. అలాగే ఇళ్ల వద్ద సరైన మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేశ్, శ్రీరాములు శ్రీనివాస్, సత్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో వార్డు కమిటీల ఎన్నిక

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ వార్డు కమిటీల ఎన్నిక త్వరలోనే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహాగౌడ్ తెలిపారు. స్థానిక రాజీవ్ స్మారక భవనంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త నిరంతరం పనిచేయాలని కోరారు.

రజక బంధు ప్రకటించాలి

బొమ్మలరామారం : అన్ని రంగాల్లో వెనుకబడిన రజక వృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం రజక బంధు ప్రకటించాలని సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ కోరారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన రజక వృత్తిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ కుమార్‌లు, మల్లేష్, నాయకులు ఉన్నారు.

అవగాహన ర్యాలీ

బీబీనగర్ : మండలంలోని అన్నంపట్ల గ్రామంలో పర్యావరణ హిత జీవనశైలిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత, పచ్చదనం, నీటి పొదుపు పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు.

రాష్ట్ర సదస్సు కరపత్రం ఆవిష్కరణ

వలిగొండ : ఈనెల 25న ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు శనివారం ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు సిర్పంగి స్వామి, కల్యూరి రామచంద్రం, చేగూరి నగేశ్, జోగయ్య చారి, శ్రీనివాస్, చేగూరి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఈసం సమీర్ వైద్యఖర్చుల కోసం మంజూరైన రూ 90వేల ఎల్‌ఓసీని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం నార్కట్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పున్న జగన్‌మోహన్, పున్న వెంకటేశం, దాసిరెడ్డి శ్రవన్‌కుమార్, మల్లారెడ్డి, కంకల హరీశ్ పాల్గొన్నారు.